# స్టీలుగిన్నె

ఆదిత్య



"అమ్మగారూ! అంట్లడెయ్యండి; బేగెల్లి పోవాలి పొద్దు" హడావిడిగా చీపురు పట్టుకుని పాచి చిమ్మటానికి వీధిలోకి పరిగెత్తింది శివాలు.

తూరుపు తెల తెల వారుతోంది. అప్పుడే లేచి చేతిలో పళ్ళపొడి వేసుకుని పళ్ళు తోముకుంటున్న పద్మావతి, శివాలు హడావిడికి నవ్వుకుంది. రోజూ వస్తూనే హడావిడిగా వచ్చి పద్మావతిని కంగారు పెట్టేసి ఇంటి పనంతా పదే పది నిముషాల్లో చేసి వెళ్ళిపోతుంది. ఉదయం 5 గంటల నుంచి ఏడుగంటల వరకూ రమారమి ఎనిమిది మందింట్లో పాచి పని చేసి ఆదే వీధిలో ఉన్న ప్రెస్సుకెళ్తుంది. అక్కడ ప్రెస్సంతా ఊడ్చి, మంచినీళ్ళు పోసి సాయంత్రంవరకూ అక్కడేఉండి మధ్య మధ్యలో ప్రెస్సు యజమాని చెప్పే పనులు— టీ తెచ్చివ్వడం— వంటిపనులు చేస్తూంటుంది శివాలు.

ఇంత చాకిరీ చేసినా దాని సంపాదన మీద బతికే జీవాలు ఇంటిదగ్గర చాలా ఉండటంతో దానికి ఏమీ మిగలదు. అయినా శుభ్రమైన చీర కట్టుకుని, ముద్దుగా తల దువ్వుకుని, బారెడు పూలదండ పెట్టుకుని, చేతులనిండుగా రక రకాల గాజులు వేసుకుని, మనిషి నలక్కుండా, తాజాగా, పువ్వులా పనిలోకి వస్తుంది శివాలు.

పని చేస్తున్నంతసేపూ హుషారుగా ఆ కబురూ ఈ కబురూ చెప్పి ఝుణ ఝుణలాడించి వెళ్ళిపోతుంది. శివాలు పనిలోకి వస్తే హఠాత్తుగా గాలీ, దుమారం వచ్చినట్టే!

"ఇంకా గిన్నెలెయ్యనేదేంటమ్మగారూ! ఇయ్యాల పత్రం బాబుగారు బేగి రమ్మన్నారు. ప్రెస్సు కాడికి ఓరో వత్తన్నారంట. కాగితకాల దండలంటించాల, బేగిరా" అన్నారు

ఆలోచిస్తూ జామ చెట్టుకింద నిలబడ్డ పద్మావతి, శివాలు మాటలతో ఈ లోకంలోకి వచ్చి గబగబా లోపలికెళ్ళి గిన్నెలు పడేసింది.

శివాలు స్టీలు గిన్నెలన్నీ ఓ పక్క పెట్టి ఇత్తడి గిన్నెలన్నీ గబగబా తోమేసింది దానికి స్టీలు గిన్నెలంటే ఎంతో ఇష్టం. చేతులు మంటపుట్టేలాగా ఇత్తడి గిన్నెలు తోమినట్టుగా తోమక్కర్లేదు విమ్ పౌడరు వేసి చేత్తో రాసినా శుభ్రంగా ఉండే ఆ గిన్నెలంటే శివాలుకి సరదా!

మిగతా వాళ్ళలా కాకుండా పద్మావతి, శివాలు ఎంత అడిగితే అంత విమ్ పౌడరు వేస్తుంది. ఆ పౌడరు వేసి ఎక్కడా ఓ జిడ్డు మరకన్నా లేకుండా తళతళ మెరిసేలాగా తోమి పెరటి గుమ్మంలో బోర్లించింది శివాలు.

జామచెట్టు కొమ్మల్లోంచి వస్తున్న ఎండ ఆ గిన్నెల మీద పడి గిన్నెలు వెండిలా మెరుస్తున్నాయి! ఒక్క క్షణం ఆ గిన్నెల వైపు మైమరచిపోయి చూసింది శివాలు. మిగిలిపోయిన అన్నం పట్టుకెళ్ళటానికి తెచ్చుకున్న తన సత్తుగిన్నె వంక నిరసనగా చూసింది శివాలు.

"అబ్బ! ఎంత బాగా తోమావే శివాలూ! నిగనిగలాడుతూ కొత్త గిన్నెల్లాగా ఉన్నాయి!" మళ్ళీ రెండోసారి శుభ్రంగా కడిగి లోపల పెట్టుంటున్న పద్మావతి అంది రోజూ అనే ఆ మాట విన్నప్పుడు శివాలు ముఖం రెండు క్షణాలు వెలిగిపోతుంది.

"నే ఎల్తన్నమ్మగారూ! మల్లా సందేళ కొస్తా!" శివాలు గేటు దాటింది.

పద్మావతి ఇంటి నుంచి నేరుగా ప్రెస్సుకి వెళ్ళింది శివాలు. అక్కడ పని చేసి వచ్చిన తర్వాత శివాలుకి తళ తళ మెరిసే స్టీలు గిన్నెలు చాలా సేపటిదాకా గుర్తు వస్తాయి.

ఇంకా పొడుగు ఎదగండి

2"–8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు ఇద్దరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఏంతమాత్రం లేదు. వివరములు హిందీలోగాని, తెలుగులోగాని ఉచితం.

**NEW C. T. HOSPITAL**
**806, Mukerjie Nagr, DELHI - 9.**

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టు ద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)


సెప్టెంబర్ ఆఖరులో విడుదల

ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి

మరో మరపురాని నవల

"సంసార స్వప్నం"

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ-2.





# స్టీలు గిన్నె

ఒక్క స్టీలు గిన్నె కొనుక్కోవాలనే కోరిక పుడుతుంది. "కానీ ఎట్లా? సంపాదించింది తిండికీ, అయ్యా మందులకే చాలవు ఇంక ఏంపెట్టి కొనాల? ఒకటా రెండా? వలభై రూపాయలెడ్తే కాని ఓ మాదిరి గిన్నె రాదాయెను." శివాలు మనసు ఉసూరుమంటుంది ఈ ఆలోచనకి.

సాయంత్రం అయిదున్నర గంటలకి పనులన్నీ ముగించుకొని గుడిసెకి వస్తున్న శివాలుకి గూడెం మధ్యగా పెద్ద గుంపు కనిపించింది. గూడెంలోని చిన్నా, పెదా అందరూ కలిసి దేన్నో కుతూహలంగా, ఎగబడి మరీ చూస్తున్నారు.

శివాలు సత్తుగిన్నె గుడిసెలో పారేసి తను కూడా పరిగెత్తింది.

గుంపు మధ్యగా ఒకతను పెద్దగంప పెట్టుకుని కూర్చున్నాడు. అందులో లేనిదంటూ లేవు. సిల్వర్ డబ్బాలు, కన్నాలగరిటెలు, అట్లకాడలు, ప్లాస్టిక్ బుట్టలు. ప్లాస్టిక్ బకెట్‌లు అన్ని సైజులవీ ఉన్నాయి; దువ్వెనలు, రిబ్బన్లు, సెకెండ్‌హాండ్ బట్టలూ, పిన్నులూ ఉన్నాయి.

ఎవరికి కావల్సినవి వాళ్ళు కొనుక్కుంటున్నారు.

అన్నింటికంటే శివాలు దృష్టిని ఆకర్షించింది ఒకే ఒకటి! అది గంప మధ్యగా పెట్టిన స్టీలు గిన్నెలు!!... అంత పెద్దవీ కాకుండా, అంత చిన్నవీ కాకుండా మధ్యస్థంగా ఉన్న స్టీలు గిన్నెలు! ...

శివాలు వెళ్ళేసరికి ఆ స్టీలు గిన్నెలు సంగతే చెప్తున్నాడు గంపవాడు! ... వాయిదాల పద్ధతి మీద ఇస్తాడు ఆ గిన్నెలు! నెలకి ఖచ్చితంగా 'ఇంత' ఇవ్వాలనేం లేదు. ఎవరి శక్తి కొలది వారు ఇవ్వచ్చు. ఒక్కొక్క గిన్నె రు 40 లు. ఒకవేళ పూర్తిగా కట్టలేకపోయినా వాళ్ళు కట్టిన డబ్బులో అయిదు రూపాయలు మినహాయించుకుని మిగిలినడబ్బు వాపసు ఇచ్చేస్తాడు!!

అంతా విన్న శివాలు బుర్ర వేగంగా పని చేస్తోంది.. ఈ అవకాశం పోతే తను ఛస్తే స్టీలుగిన్నె కొనలేదు. తన కోరిక తీరటానికి భగవంతుడు పంపించిన మంచి అవకాశం. ఇందులో తనకి కష్టమేమీ లేదు. అంతా ఒకసారి ఇవ్వక్కర్లేదు! అంతా పూర్తిగా

దొరి ంచలేక పోయినా తిరిగి మన డబ్బు మన కిచ్చేస్తాడు. రు. 5 లేగా నష్టం. మూడు సార్లు సినిమాలు చూసినంత!!

తళతళా గంప మధ్యగా మెరుస్తున్న గిన్నెల వంక ఒక్క క్షణం చూసి నిర్ణయించేసుకుంది శివాలు!

తనకు కావల్సిన గిన్నె చూపించి అది కావాలంది శివాలు! గంపవాడు శివాలు పేరు చిన్న పుస్తకంలో రాసుకుని దాని ధరెంతో చెప్పాడు. శివాలు వచ్చే నెల మంచి వాయిదాలు చెల్లిస్తానని చెప్పింది.

ఆ రోజు నుంచి డబ్బు కూడబెట్టడంలో శివాలు దీక్ష పట్టినట్టుగా మారిపోయింది. సినిమాలు చూడటం మానేసింది! రోజూ మూడు గంటలకి ముప్ఫయి పైసలిచ్చి తాగే 'టీ' మానేసింది. సాయంత్రం పూట ఇరవై పైసలిచ్చి పూలు కొనుక్కోవటం మానేసింది. అప్పుడప్పుడూ రాత్రిపూట తిండి కూడా మానేస్తోంది. అలా కూడబెట్టిన డబ్బంతా నెలాఖరుకి వాయిదా చెల్లిస్తోంది.

ఎనిమిది నెలలతర్వాత వాయిదాలన్నీ చెల్లించగలిగింది శివాలు! స్టీలుగిన్నె శివాలుకి ఇచ్చేసాడు గంపవాడు!

తళ తళ మెరుస్తున్న కొత్త స్టీలుగిన్నె చూడగానే మురిసిపోయింది శివాలు; "అబ్బ! ఎట్టాగయితేనేం తను టీలుగిన్నెకొనుక్కుంది. ఇది తన సొంతం! అచ్చంగా తనదే!"

శివాలుకి ప్రపంచాన్ని జయించినంత గర్వం కలిగింది!

ఎవరెస్టు ఎక్కినంత ఆనందం కలిగింది.

"శివాలూ! ముప్పావలా ఎడితే పెద్ద బజారులో ఎలటీ మిసనీతో గిన్నెమీద నీ పేరే స్తారే! ఏయించుకోవే! బాగుంటాది!" — గిన్నె వళ్ళో పెట్టుకుని తెగ మురిసిపోతున్న శివాలుకి పక్క గుడిసెలోని రత్తాలు సలహా ఇచ్చింది.

వెంటనే బజారెళ్ళి శివాలు తన గిన్నె మీద తన పేరు వేయించుకుంది. చదువురాని శివాలు ఆ పేరుని చేత్తో తడిమి తడిమి సంబర పడింది.

మరునాడు పనిలోకి వెళ్తున్నప్పుడు తన స్వంత స్టీలుగిన్నె పట్టుకుని వెళ్ళింది శివాలు. గిన్నెలన్నీ ఉత్సాహంగా తోమేసింది.

మిగిలిపోయిన అన్నం వేయటానికి వచ్చినపుడు శివాలు చేతిలో ఉన్న స్టీలుగిన్నె వంక అనుమానంగా చూసింది పద్మావతి.

"నాదేనమ్మగోరూ! వాయిదాలెట్టి కొన్నాను. అన్ని సరుకులూ గంపలో ఎట్టుకుని వాయిదాల మీద ఇస్తాడమ్మగారూ! ఆడిదగ్గర కొన్నాను. నలభై రూపాయలు. వరీగట్టానా అమ్మగోరూ! ఖరీదు లాగయిపోనాదా?"— అమాయకంగా శివాలు ఆ గిన్నె కొనటానికి ఎన్ని అవస్థలు పడిందో చెప్పింది.

శివాలు మాటలు వింటున్నా పద్మావతి మనసులో అనుమానం పురుగులా దొలుస్తూనే ఉంది.

శివాలు వెళ్ళిపోయాక పక్కింటికెళ్ళి సుబ్బలక్ష్మికి ఫోన్‌చేసింది పద్మావతి—

"హలో సుబ్బలక్ష్మిగారేనా మాట్లాడేది? ఆ! మరేం లేదండీ! మీ ఇంట్లో ఆ మధ్య ఓ స్టీలు గిన్నె పోయిందన్నట్టు, మీరు చెప్పినట్టుగా గుర్తు. ఇవాళ శివాలు చేతిలో ఒక స్టీలు గిన్నె చూశానండీ! అది చూసిన దగ్గర్నుంచీ నాకు అనుమానం వేస్తోంది. వాయిదాల పద్ధతిమీద కొన్నానని బుకాయిస్తోంది. దాని మొహం. అది స్టీలు గిన్నె కొనడమేమిటి? ఆ?!... ఆ!... ఆ! మీరు సరిగా వెతికి రేపు నాకు చెప్పండి దాని గోళ్ళూడగొట్టి లాక్కుంటాను. ఆ! ఆ! అలాగే! వెతకండి. వెతికాక నాకు ఫోన్ చెయ్యండి రేపు."

మరునాడు మధ్యాహ్నం సుబ్బలక్ష్మి గిన్నె కనిపించలేదని ఫోన్ చేసింది.

సాయంత్రం శివాలు గిన్నెలుతోముతుంటే పద్మావతి గుమ్మంమీద కూర్చుంది.

"ఒసే శివాలూ! సుబ్బలక్ష్మిగారింట్లో నువ్వే కదుటే పనిచేసేవు?"

"అవునమ్మగారూ! నేనే!"

"ఆమధ్య సుబ్బలక్ష్మిగారింట్లో ఇలాంటిదే స్టీలుగిన్నె పోయిందిట"— శివాలు ఓ పక్కగా పెట్టిన గిన్నెవంక చూపించింది పద్మావతి.

శివాలు గిన్నె తోమటం ఆపేసి అర్థం కానట్టుగా చూసింది— "ఏటమ్మగారూ! మీరనేది? నాతో ఆయమ్మ ఎప్పుడూ అన్లేదే?"


"ఏమిటంటారు నీతో? అన్నీ నీతో చెప్పాలా ఏమిటి? పోయింతర్వాత వస్తువు మళ్ళా దొరుకుతుందా? ఈ గిన్నె అలాగే ఉందిగా?"


శివాలు విభ్రాంతపడి, "అమ్మగారూ! ఏటి మీరనేది? నాను ఆ రింట్లో ఈ గిన్నె ఎత్తుకొచ్చాననంటారా ఏటి?"

"ఇంకా అవటం ఏమిటి? దొంగముండా! శుభ్రంగా కనపడుతోంటేనూ! అందరూ చెప్తే ఏమిటో అనుకున్నాను. ఇంత బరితెగించావటే? ఏ దొంగ తనాలూ చేయకపోతే ఇంత శుభ్రంగా, ఇంత షోగ్గా తయారవటానికి నీకు డబ్బెక్కడేదుంది?!... నేనప్పుడే అనుకున్నా...దొంగతనం చేయటమే కాకుండా ఆ గిన్నె పబ్లిగ్గా తీసుకొస్తున్నావు కూడాను."

పద్మావతి అంటున్న మాటలకి శివాలుకి ఏడుపు వచ్చింది. సగం తోమిన గిన్నెలు అలాగే వదిలేస్తూ లేచి నిలబడింది.

ఏడుస్తూ "అమ్మగారూ! నా కట్టాంట






## మరమనుషుల దేశం !

జపాను దేశాన్ని పారిశామిక మర మనుషుల కేంద్రంగా నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రపంచంలో ప్రస్తుతం వుపయోగంలో వున్న మరమనుషుల్లో సుమారు 70 శాతం జపానులోనే వున్నారు. ప్రస్తుతం మరమనుషుల ప్రయోజనాలు ఎక్కువవుతున్నాయి. అందువలన వివిధరంగాల్లో పనిలోని మాంద్యాన్ని తొలగించేందుకు మరమనుషులను ప్రవేశ పెడుతున్నారు. వందలకొద్ది వెల్డింగ్ మరమనుషులు కార్ల తయారీ పరిశమలో వున్నారు. ఎలక్ట్రానిక్ రంగంలో, మైక్రో చిప్స్ తయారీలో, టెర్మినల్స్‌ను కలుపడానికి మరమనుషులనే వుపయోగిస్తున్నారు.

## స్టీలు గిన్నె

బుద్ధి లేదమ్మగారూ ! ఇన్నాళ్లు మట్టీ సూస్తున్నారు గదా అమ్మగారూ ! నా సంగతి తెలవదా ? ... నిన్నటేల పొద్దున్నే మీకు సెప్పాగా ఎన్ని అవస్తలుపడి నేను కొన్నానో!... ఇదిగో వెంటనే దీనిమీద ముప్పావలా ఎట్టి పేరు కూడా ఏయించుకున్నా సూడండి'' శివాలు గిన్నె పద్మావతి దగ్గరికి తీసుకొచ్చి పేరు చూపించింది.

“ఆ! ... పేరుదేముందిలే! ఏ గిన్నె పట్టుకెళ్ళినా వేస్తారు. అదేం సాక్ష్యమా ఏమిటి ? ఇది ఖచ్చితంగా సుబ్బలక్ష్మిగారిదే! నేను వాళ్ళింట్లో ఎన్నోసార్లు చూసాను. కాదంటావేమిటి ?'' పద్మావతి శివాలు చేతిలోంచి గిన్నె లాక్కుని లోపల పెట్టేసింది.

శివాలు గగ్గోలు పెడ్తూ ఏడ్చి మొత్తుకుంది. పద్మావతి చలించలేదు. రెండు గంటలసేపు బతిమాలి, నిజం నమ్మించటానికి ప్రయత్నించి విఫలమై, తూలుకుంటూ, ఏడుస్తూ గుడిసె కెళ్ళిన శివాలు జ్వరంతో వళ్ళు తెలియకుండా పడి పోయింది.

అసలు సుబ్బలక్ష్మి గారి గిన్నె పోనేలేదనీ, ఆ విషయం పద్మావతికి తర్వాత సుబ్బలక్ష్మి ఫోన్‌చేసి చెప్పిందనీ, అయినా పద్మావతి శివాలు 'స్టీలుగిన్నె' ఇవ్వలేదనీ శివాలు కేం తెలుసు పాపం ?! ...